
www.prajasakti.com
ప్రజాశక్తి
గురువారం 25 జనవరి 2024
5
శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు





కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత

ప్రజాశక్తి-నెల్లూరు: పోలీసు శాఖలో పనిచేస్తూ అకాల మరణం చెందిన సహచర కానిస్టేబుల్ ఎం. రవి కుటుంబానికి 2009 బ్యాచ్ తోటి పోలీసులు, సహచర ఉద్యోగులు స్పందించి ఆర్థిక సహాయంగా రూ. 2 లక్షలను ఫిక్సడ్ డిపాజిట్ చేసి ఆదుకోవడం అభినం దనీయమని ఎస్‌పి డాక్టరు కె. తిరుమలేశ్వర్‌రెడ్డి తెలిపారు. బుధ వారం ఎస్‌పి కార్యాలయంలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో సంతపేట పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తూ అకాలంగా మృతిచెందిన చెందిన పిసి-2639 ఎం. రవి భార్య శిరీషకు ఈ ఫిక్సడ్ డిపాజిట్ బాండును అందజేశారు. జిల్లా యస్.పి, అడిషనల్ యస్.పి. (అడ్మిన్), 2009 బ్యాచ్ పోలీసులు జి.మస్తాన్, ఎం.వేణు, ఎస్‌కె గౌస్‌బాషా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఎం హరి నారా యణన్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో రోడ్డు భద్రత కమిటీ సమావేశం కలెక్టర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశంలో ముందుగా రోడ్డు ప్రమాదాల నివారణకు చేపడుతున్న కార్యక్రమాలను డిటిసి చందర్ వివరించారు. దేశంలో జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో 50 శాతం పైగా యువత మత్యువాత పడుతుండని, రోడ్డు ప్రమాదాల నివారించేందుకు తమ శాఖ ఆధ్వర్యంలో అన్ని కళాశాలు, హై స్కూల్ లలో అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు చందర్ చెప్పారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని ప్రధాన కూడళ్లను క్షుణ్ణంగా పరిశీలించి సిగ్నల్స్ ఏర్పాటు, హైమాస్ట్ లైట్లను అమర్చలే చర్యలు చేపట్టాలన్నారు. జాతీయ రహదారి విస్తరణ పనులు జరుగుతున్నందున ప్రమాదాలు జరగకుండా సైన్ బోర్డులు, డేంజర్ గుర్తులు, డైవర్షన్ బోర్డులు తప్పనిసరిగా ఏర్పాటు చేయాలని నేషనల్ హైవే అధికారులను ఆదేశించారు. జాతీయ రహదారిలో నిత్యం ప్రమాదాలు జరుగుతున్న బుజబుజ నెల్లూరు, మనుబోలు సమీపంలోని బద్వేల్ క్రాస్ రోడ్డు వద్ద ప్రమాదాల నివారణకు లైట్లు బ్లింకింగ్ చేయడం, హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయడం వంటి చర్యలు చేపట్టాలన్నారు. నెల్లూరు నగరంలోని ట్రాఫిక్ పోలీసులకు జాకెట్లు, గ్లౌజులు, ఎయిర్ ప్యూరిఫైయర్లను అందించాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు.



మాట్లాడుతున్న కలెక్టర్ ఎం హరినారాయణన్

పశువులు రాకుండా చర్యలు

ఎస్‌పి డాక్టరు కె.తిరుమలేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ పొదలకూరు–రాపూరు, పొదల కూరు– నెల్లూరు, మర్రిపాడు– ఆత్మకూరు రహదారిపై సమీప గ్రామాల ప్రజలు తమ పశువులను వదులుతున్నారని, దీంతో వాహనాలకు పశువులు రాత్రి సమయాల్లో కనిపించకుండా ఉండడం, అడ్డంగా రావడంతో ప్రమాదాలు జరుగుతున్నా యన్నారు. పలుమార్లు అవగాహన కల్పించి నప్పటికీ రోడ్లపైకి పశు వులను వదలు తున్నారని,పశువుల నుండి ప్రమాదాలు జరగకుండా రేడియం పెయింటింగ్ ను పశువులపై పూస్తే రాత్రి సమయాల్లో ప్రమాదాలను నివారించవచ్చని, ఈ దిశగా పంచాయతీ అధికారులు చర్యలు చేపట్టాలని సూచించారు. సమావేశంలో డిటిసి చందర్, నేషనల్ హైవేస్ పిడి దేవేష్ గోయల్, ట్రాఫిక్ డిఎస్పి సుబహాన్, ఎస్ హెచ్ ఆర్ అండ్ బి డిఇఇ అనిల్ కుమార్ రెడ్డి, ఆర్టీఓ సుధాకర్ రెడ్డి, డిఎంహెచ్ఒ ఖాదర్ వలీ, డీఈవో గంగా భవాని, డిప్యూటీ సిటీ ప్లానింగ్ ఆఫీసర్ దేవి కుమారి, మున్సిపల్ ఎస్‌ఈ సంపత్ కుమార్, ఆర్ అండ్ బి ఎస్‌ఈ గంగాధర్, ప్రజా రవాణా అధికారి శేషయ్య, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లు మురళీమోహన్, బాల మురళీకృష్ణ, రాంబాబు, వై వి పూర్ణచంద్రరావు, స్వప్నిల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కార్యాలయం ప్రారంభం

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : నెల్లూరు నగర పాలక సంస్థ కార్యాలయంలోని కమిషనర్ విభాగాన్ని పూర్తి స్థాయిలో ఆధునీకరించి బుధవారం ప్రారంభించారు. ప్రారంభ కార్యక్రమంలో కమిషనర్ వికాస్ మర్మత్, పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల ఉద్యోగులు కారు లతో వివిధ సమీక్షలు నిర్వహిం చేందుకు అవసరమైన అన్ని సౌకర్యాలను కమిషనర్ విభాగంలో ఆధునీ కరించారు. నగర పాలక సంస్థ అన్ని విభాగాల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



నేడు జాతీయ ఓటర్ల దినోత్సవం

ప్రజాశక్తి-నెల్లూరు : జాతీయ ఓటర్ల దినోత్సవం జిల్లాలో ఘనంగా నిర్వహించాలని కలెక్టర్ ఎం.హరి నారాయణన్ ఒక ప్రకటనలో తెలిపారు. గురువారం 14 వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా ఉదయం 10 గంటలకు నెల్లూరు గాంధీ బొమ్మ సెంటర్ నుంచి ర్యాలీ నిర్వహించాలి. అనంతరం కలెక్టరేట్‌లోని తిక్కన ప్రాంగణంలో జాతీయ ఓటర్ల దినోత్సవం కార్యక్రమం జరుగు తుందన్నారు. జాతీయ ఓటర్ల దినోత్సవం ప్రతి పోలింగ్ స్టేషన్ స్థాయిలో, మండల, నియోజకవర్గ ,జిల్లాస్థాయిలో ఘనంగా నిర్వహించాలని, 'ఓటు కన్నా ముఖ్యమైనది ఏదీ లేదు నేను కచ్చితంగా ఓటు వేస్తాను 'ప్రతి ఒక్కరూ ఓటు వేయటం బాధ్యతగా భావించి ప్రతి ఒక్కరూ జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ చేయాలన్నారు.

ఆర్థిక బకాయిలు విడుదల కోరుతూ

యుటిఎఫ్ పోరుబాట

ప్రజాశక్తి-నెల్లూరు : ఉద్యోగ, ఉపాధ్యాయులకు గత మూడేళ్ల నుంచి పెండింగ్‌లో ఉన్న ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని యుటిఎఫ్ పోరుబాటలో భాగంగా బుధవారం గాంధీ బొమ్మ సెంటర్ నుండి విఆర్‌సి సెంటర్ మీదుగా కలెక్టరేట్ వరకు నిరసన ర్యాలీ చేపట్టారు. ఈ నిరసన ర్యాలీలో దాదాపు 200 మంది కార్యకర్తలు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి ఎన్ నవ కోటే శ్వరరావు మాట్లాడుతూ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఉద్యోగ ఉపాధ్యాయులకు అనేక మోసపూరిత వాగ్దానాలు చేసిందని, అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యోగ ఉపాధ్యాయులను శత్రువులను చూసినట్లుగా చూస్తుందన్నారు. నికరంగా ఉపాధ్యాయులకు రావాల్సిన పిఆర్‌సి బకాయిలు గానీ, డిఎ బకాయిలుగానీ, కనీసం వారు దాచుకున్న సొమ్ము లోన్ రూపంలో తీసుకునే దానికి కూడా వీలు లేనటువంటి దుస్థితిని ప్రభుత్వం కల్పించిందని, దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించాలని కోరారు. జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వి.వి. శేషులు, జీ.వి చలపతి శర్మ మాట్లాడుతూ ఈ ప్రభుత్వం అధికారంలోకి రావడం కోసం ఉద్యోగ ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోగా వారి పొదుపు ఖాతాలో ఉన్న మొత్తాలు లోన్ల రూపంలో తీసుకొనుటకు కూడా అవకాశం లేని పరిస్థితి కల్పించిందని, జీతాలు కూడా ఒకటో తేదీ ఇవ్వడం లేదన్నారు. వీటిని పరిష్కారించమని అడిగితే ప్రజాస్వా మికంగా అరెస్టు చేసి ఉద్యమాన్ని అనిచి వేసే ధోరణిలో వ్యవహరిస్తున్నారన్నారు. ఇది సరైన పద్ధతి కాదన్నారు. పూర్వపు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. బాబు రెడ్డి , జిల్లా గౌరవాధ్యక్షులు కె. వెంకటేశ్వర్లు, జిల్లా కోశాధికారి ఏ. మురళీధర్ రావు, జిల్లా కార్యదర్శి ఎన్. సురేంద్రబాబు, జి. దయాకర్,కె. నాగిరెడ్డి,ఎస్‌కె ఖాజావలి, ఎన్. మధు సూదన్ రావు, శ్రావణ్ కుమార్ , పి. సుభాషిని మండలాల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఉన్నారు.



ర్యాలీ చేపట్టిన యుటిఎఫ్ నాయకులు

జంతు పరిరక్షణ సామాజిక బాధ్యత

ప్రజాశక్తి-నెల్లూరు : జంతు సంక్షేమాన్ని సామాజిక బాధ్యతగా భావించి, నోరులేని మూగజీవాల పట్ల ప్రతి ఒక్కరూ ప్రేమాభిమానాలు కలిగి ఉండాలని పశుసంవర్ధక శాఖ జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు పేర్కొన్నారు. బుధవారం రైల్వే ఫీడర్స్ రోడ్డులోని పశుసంవర్ధక శాఖ కార్యాలయంలో జంతు హింస నివారణ సంస్థ కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. జాయింట్ డైరెక్టర్ మహేశ్వరుడు మాట్లాడుతూ ఈనెల 14 నుంచి 30 వరకు జంతు సంక్షేమ పక్షోత్సవాలను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. పశుపక్షాదుల పట్ల మానవీయ కోణంలో వ్యవహరించాలని, వాటిని హింసించడం చట్టరీత్యా నేరమన్నారు. పశువులను సురక్షితంగా శ్వాస ఆడే విధంగా వాహనాల్లో రవాణా చేయాలని, మేత, తాగునీరు ఉండేలా కనీస జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పశుపక్షాల మనుగడకు ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యతగా వాటిని ఆదరించాలని, నోరులేని మూగజీవాల పట్ల పిల్లల్లో ప్రేమాభిమానాలు కలిగేలా చిన్నప్పటినుంచే అవగాహన కల్పించాలని సూచించారు. కమిటీ సభ్యులందరూ పశు పక్షాదులను రక్షించేందుకు తమ వంతు కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం జంతు సంక్షేమ పక్షోత్సవాల కరపత్రాలను కమిటీ సభ్యులు ఆవిష్కరించారు. ఈ సమావేశంలో కమిటీ సభ్యులు క్రైమ్ డిఎస్పి శివాజీ రాజ, డిప్యూటీ డీఈవో లక్ష్మి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మురళీమోహన్, డాక్టర్ మధులత, డాక్టర్ యశోద, డాక్టర్ జయచంద్ర, ఉమాదేవి, డాక్టర్ కన్నన్, డాక్టర్ మాలకొండయ్య, జయ ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.



అంగన్‌వాడీల సంబరాలు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు

రాష్ట్ర ప్రభుత్వ నిర్బంధాన్ని, కుయుక్తులను ఎదుర్కొని సమ్మె జయప్రదం కావడం పట్ల మండలంలోని అంగన్‌వాడీలు బుధవా రం నిర్వహించిన సంబరాలు అంబరాన్నంటాయి. ఈ సంద ర్భంగా చేపట్టిన విజయోత్సవ ర్యాలీ అంగరంగ వైభవంగా జరిగింది. సమ్మెకు సంఘీ భావం ప్రకటించిన ప్రజా సం ఘాలకు, వివిధ రాజకీయ పా ర్టీలకు, ప్రజలకు అంగన్వాడీలు ధన్యవాదాలు తెలిపారు. సిఐటియు మండల కార్యదర్శి, ఆటో యూనియన్ జిల్లా అధ్య క్షులు మారుబోయిన రాజా ప ర్యవేక్షణలో, అంగన్వాడీ మం డల కార్యదర్శి ఎస్.కె మస్తాన మ్మ అధ్యక్షతన జరిగిన ఈ కా ర్యక్రమానికి సిఐటీయు జిల్లా ప్రధాన కార్యదర్శి కటారి అజయ్ కు మార్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ప్రభుత్వం జీతాలు పెంచడానికి అంగీకరించి అంగన్‌వాడీ సంఘాలతో ఒప్పందం చేయడం హర్షణీయమని, అంగీ కరించిన అంశాల అమలుకు రాష్ట్ర ప్రభుత్వం తక్షణం చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం ఎటువంటి కక్ష సాధింపులకు పాల్పడకుండా ఉద్యోగుల హక్కులను గౌ రవించాలని అజయ్ కుమార్ కోరారు. సమస్యల మీద 42 రోజుల పాటు సమ్మె చేసి ప్రభు త్వం జరిపిన చర్చలతో సమ్మె ను విరమించడం జరిగిందన్నారు. 42 రోజు లో సమ్మెలో 12 మంది అంగ న్వాడీలు చనిపోవడం అత్యం త బాధాకరమని అజయ్ కు మార్ ఆవేదన వ్యక్తం చేశారు. బాధితుల కుటుంబాలకు ప్రభు త్వం న్యాయం చేయాలని ఆ యన డిమాండ్ చేశారు.ప్రభుత్వంతో కుదరిన ఒప్పందాలను ఆయన వెల్లడించారు.



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కె అజయ్‌కుమార్

ఘనంగా 'చిల్లకూరు' ప్రమాణ స్వీకారోత్సవం

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : ఆంధ్రప్రదేశ్ డెయిరీ డెవలప్ మెంట్ కోఆపరేటివ్ ఫెడరేషన్ లిమిటెడ్, మంగళగిరికి నాన్– అఫీషియల్ పిఐసి చైర్మన్‌గా తోటపల్లిగూడూరు మండలం పొట్లపూడి గ్రామానికి చెందిన చిల్లకూరు సుధీర్ రెడ్డిని ఎపి ప్రభుత్వం నియమించిన విషయం తెలిసిందే. బుధవారం సు ధీర్ రెడ్డి ప్రమా ణ స్వీకారమ హోత్సవం అట్ట హా సంగా జరిగింది. వ్యవసాయ శాఖ మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మంత్రి గోవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ భవిష్యత్తులో సుధీ ర్ రెడ్డి మరెన్నో అత్యుత్తమ పదవులు అలంకరిం చాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సుధీర్ రెడ్డిని ఆయన అభినందించారు. వైసిపి కన్వీనర్ ఉప్పల శంకర య్య గౌడ్, నాయకులు ఇసనాక ర మేష్ రెడ్డి, తలమంచి సురేంద్ర బాబు, జెడ్పిటిసి శేషమ్మ, ఏ ఎంసి డైరెక్టర్ మన్నెం సుబ్రహ్మ ణ్యం గౌడ్, ఈదూరు రామాచా ర్యులు, చిరంజీవి, ఆకుల మ ధు, మెట్టా విష్ణువర్ధన్ రెడ్డి, నెల్లూరు ప్రసాద్, కోటశేఖర్ రెడ్డి పాల్గొని సుధీర్‌రెడ్డికి శుభాకాంక్షలు తెలిపారు. చిల్లకూరు సుధీర్‌రెడ్డి పంచాయతీ సర్పంచ్ నుంచి రాష్ట్ర స్థాయి వర కు ఎదిగారు.



అభివృద్ధి పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- నెల్లూరు అర్బన్ : నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో పని గట్టుకొని తనపై బురద జల్లుతూ, దుష్ప్రచారం చేసే వారి మాటలను నమ్మ వద్దని ఎంపి ఆదాల ప్రభాకర్ రెడ్డి పేర్కొన్నారు. రూరల్ నియోజకవర్గంలోని వావిలేటిపాడు గ్రామంలోని ఎస్టీ కాలనీలో వివిధ అభివద్ధి కార్యక్రమాలకు ఆయన బుధవారం శంకు స్థాపన చేశారు. ఆయన మాట్లాడుతూ నెల్లూరు రూరల్ నియోజకవర్గం లో గడిచిన 11 నెలల్లో ఇప్పటివరకు 150 కోట్లతో అభివద్ధి పనులు చేశామని తెలిపారు. తాను ఎంఎల్‌ఎగా గెలిస్తే మరో 1000 కోట్ల మేర అభివృద్ధి పనులు చేస్తానని తెలిపారు.

విద్యార్థులకు ట్యాబ్‌లు పంపిణీ

ప్రజాశక్తి - నెల్లూరు సిటీ : స్థానిక అల్లీపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థులకు బుధవారం వైసిపి నాయకులు జయవర్ధన్ ట్యాబ్‌లు పంపిణీ చేశారు. ట్యాబ్‌ల సహకారంతో విద్యార్థులు వివిధ సబ్జెక్టుల్లోని సందేహాలను నివృత్తి చేసు కోవాలన్నారు. పవన్ కుమార్ రెడ్డి, ప్రసన్న కుమార్ రెడ్డి, పాములూరు సుబ్బారావు, కంటేపల్లి బాల చంద్రయ్య, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

లైన్‌మెన్ మృతి

సైదాపురం : మండలంలోని వేములచేడు గ్రామ సమీపంలో విద్యుత్ మరమ్మతులు చేస్తుండగా విద్యుత్ షాక్‌కు గురైన లైన్‌మెన్ చెంజి శ్రీనివాసులు(43) మృతిచెందాడు. వివరాల మేరకు మండల పరిధిలోని పాలూరు సబ్ స్టేషన్ లో విద్యుత్ లైన్ మెన్ గా విధులు నిర్వహిస్తున్న చెంజి శ్రీనివాసులు(43) విధుల్లో భాగంగా బుధవారం ఉదయం వేమలచేడులోని పంట పొలాల్లో నూతనంగా విద్యుత్ లైన్ ఏర్పాటుకు సిబ్బందితో కలసి పనులు నిర్వహిస్తుండగా, ఒక్కసారిగా కరెంటు షాక్ తగలడంతో అక్కడికక్కడే మతి చెందినట్లు అధికారులు తెలిపారు. సమాచారం తెలుసుకున్న సైదాపురం ఎస్‌ఐ వాసు ఘటనా స్థలికి చేరుకొని మృతదేహాన్ని పరి శీలించారు. మృతదే హాన్ని పోస్టు మార్టం నిమిత్తం గూడూరు ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు ఇవే..

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు పట్టణంలోని కోవూరు రోడ్‌లోని మగ్గల మిల్లు దగ్గర లైన్ వర్క్ జరగనుంది. 11 కెవి ఉప్పు చెరువు ఫీడర్ పరిధిలో గురువారం ఉదయం 10:00 నుంచి సాయంత్రం 04:00 వరకు కరెంట్ సరఫరా నిలుపుదల చేయబడునని అసిస్టెంట్ ఇంజనీర్ టివి నరసిహం తెలిపారు. ఆ ఫీడర్ కింద ఉన్న జనార్ధన కాలనీ దుర్గమ్మ గుడి ప్రాంతం, కోవూరు రోడ్డు, మగ్గల మిల్లు ప్రాంతం, ఉప్పు చెరువు, ఏకలవ్య నగర్, పాలిటెక్నిక్ కాలేజీ, బందావనం తదితర ప్రాంతాల ప్రజలు గమనించి సహకరించాలని ఆయన కోరారు.

జనసేనలో జానీమాస్టర్ చేరిక

నెల్లూరు అర్బన్ : ప్రముఖ సినీ కొరియోగ్రాఫర్ జానీమాస్టర్ జనసేనలో చేరారు. బుధ వారం మంగళగిరి జనసేన పార్టీ కార్యాల యంలో ఆయన జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా జానీమాస్టర్ మాట్లా డుతూ కామన్ మెన్ ప్రొటెక్షన్ ఫోర్స్ నుంచి పవన్ కళ్యాణ్ తెలుసన్నాడు. జనసేన పార్టీ ఆశయాలకు అనుగుణంగా పవన్ కళ్యాణ్ వెంట నడుస్తానని తెలిపారు. నెల్లూరుకు చెందిన పలువురు జనసేన నాయకులు ఉన్నారు.



పవన్‌కళ్యాణ్‌ను పుష్పగుచ్ఛం అందజేస్తున్న జానీ మాస్టర్

పలుచోట్ల బాలికా దినోత్సవ వేడుకలు



ప్రజాశక్తి -నెల్లూరు : సమాజంలో లింగ వివక్షత తగదని, తల్లిదండ్రులు మగ పిల్లలతో సమానంగా ఆడపిల్లలను చదివించాలని తద్వారా వారు స్వయం సంవృద్ధి సాధించగలరని లోక్ అధాలత్ న్యాయ మూర్తి వాణి పేర్కొన్నారు. బుధవారం జాతీయ బాలిక దినోత్సవాన్ని పురస్కరించుకుని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ, విద్యాశాఖ, ఐసిడిఎస్ శాఖలు సంయుక్తంగా స్థానిక పొదలకూరు రోడ్డు సమీపంలోని జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఎట్టి పరిస్థితుల్లో లింగనిర్ధారణ పరీక్షలు నిర్వహిం చరాదన్నారు. వైద్య చికిత్సల నిమిత్తం చేసిన ప్పటికీ ఫలితాలు వెల్లడించడం చట్టరీత్యా నేరమని హెచ్చరించారు. ఇన్‌ఛార్జి డిఎం అండ్‌హెచ్‌ఒ డాక్టర్ ఎస్‌కె ఖాదర్‌వల్లి మాట్లా డుతూ జిల్లాలో పిసి అండ్ పిఎన్‌డిటి చట్టాన్ని అమలు చేస్తు న్నామన్నారు. లింగ నిర్ధారణ పరీక్షలు చేసినా, ప్రోత్సహించినా చట్టరీత్యా చర్యలు తీసు కుంటామని హెచ్చరించారు. ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ హేనా సుజన్, సిడబ్ల్యుసి చైర్మన్ మాదవి , దిశ పోలీసు స్టేషన్ సిఐ రామారావు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ డిమో బి.శ్రీనివాసరావు మాట్లాడారు. ఈ సందర్భంగా పలువురికి ప్రోత్సాహక బహు మతులు అందజేశారు. హెచ్‌ఇఒ బి. నరసింహరావు, డిప్యూటి డెమో కె.కనకరత్నం, డిసిపిఒ సురేష్, సిపిఒ సుమత, జిసిడిఒ మమత, సిడిపిఒ అన్నపూర్ణ ఉన్నారు.

ఉలవపాడు : మండల కేంద్రమైన ఉలవ పాడులో జివిఎస్ ఎం ప్రభుత్వ డిగ్రీ కళా శాలలో బుధవారం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.ఎల్ సుధారాణి అధ్యక్షతన జాతీయ బాలికల దినోత్సవం ఉమెన్ ఎంప్లాయిమెంట్ సెల్ వారు ఆధ్వర్యంలో నిర్వహిం చారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి సుధారాణి మాట్లా డారు. ఉమెన్స్ ఎంప్లాయిమెంట్ సెల్ కోఆర్డినేటర్ డాక్టర్ బి.సుజాత,ఎస్. హరిత, విద్యార్థులను ఉద్దేశించి పలువురు ప్రసంగించారు. కళాశాల అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది ఉన్నారు.



అవగాహనతో కేన్సర్ దూరం

డాక్టర్ ఎం రమేష్ బాబు, కేన్సర్ వైద్య నిపుణులు

ప్రజాశక్తి - నెల్లూరు అర్బన్ : క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని, అవగా హనతోనే దాన్ని దూరం చేయవచ్చని నెల్లూరు మెడికల్ హాస్పిటల్ కేన్సర్ వైద్యనిపుణులు డాక్టర్ ఎం రమేష్ బాబు తెలిపారు. బుధవారం స్థానిక జెట్టి శేషారెడ్డి ఆడిటోరియంలో ప్రజారోగ్య వేదిక– జెట్టి శేషారెడ్డి కళా విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో పిపిసి సూపరింటెండెంట్ డాక్టర్ రాజేశ్వరరావు అధ్యక్షతన కేన్సర్ నివారణపై అవగాహనా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సుకు ఉపన్యాస కులుగా హాజరైన డాక్టర్ ఎం రమేష్ బాబు మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ధూమపానం, మద్య పానం వంటి వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. పొల్యూషన్ భారినపడకుండా ఉండాలన్నారు. క్యాన్సర్ వ్యాధిపై ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి స్క్రీనింగ్ టెస్టులు చేయించుకోవాలన్నారు. ప్రతి ఒక్కరూ 9 ఏళ్ల నుంచి నుండి 15 ఏళ్ల లోపు బాలికలకు తప్పనిసరిగా హెచ్ పి వి వ్యాక్సిన్ వేయించడం ద్వారా క్యాన్సర్ వ్యాధిని దూరం చేయవచ్చన్నారు. 40 ఏళ్లు పైబడిన మహిళలు, 50 ఏళ్లు పైబడిన పురుషులు తప్పనిసరిగా స్కిన్ టెస్టులు చేయించుకోవాలన్నారు. స్కిన్ టెస్టులు మెడ్ పవర్ ఆస్పత్రిలో రూ. 2000 చేస్తారని, ఈ అవకాశాన్ని నెల్లూరు ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా పలువురు ప్రశ్నలకు డాక్టర్ రమేష్ బాబు సమాధానమిచ్చారు. ప్రజా వేదిక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఎం వి రమణయ్య కొత్తగా విచ్చేసిన రమేష్ బాబుకు విచ్చేసిన ప్రజలకు ధన్యవాదాలు తెలుపుతూ ముగింపు ఉపన్యాసం చేశారు.



హాజరైన జనం



మాట్లాడుతున్న కేన్సర్ వైద్య నిపుణులు ఎం రమేష్‌బాబు

వైసిపి పాలనలో బిసిలకు అన్యాయం : ఇంటూరి

ప్రజాశక్తి-ఉలవపాడు : వైసిపి పాలనలో బిసిలకు అన్యాయం జరిగిందని, ఆయా వర్గాలను సిఎం జగన్మోహన్‌రెడ్డి వంచనకు గురిచేశారని కందుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు విమర్శించారు. టిడిపి పిలుపుమేరకు, జయహో బిసి కార్యక్రమాన్ని ఉలవపాడు లోని పార్టీ కార్యాలయంలో బుధవారం నిర్వహించారు. కందుకూరు టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు, పార్లమెంట్ పరిధిలోని వివిధ బిసి కమిటీల నాయకులు హాజరయ్యారు.ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ ఎన్నికలకు ముందు బిసిలకు అనేక హామీలు ఇచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత వారిని అన్ని విధాలా మోసం చేసిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. టిడిపి ప్రభుత్వ హయాంలో బిసిలను అన్ని విధాలుగా ఆదుకుంటే, ఈ ప్రభుత్వంలో వైసిపి ప్రజాప్రతినిధులే బిసిలపై హత్యలు, దాడులకు తెగబడ్డారన్నారు. జెడ్‌పి మాజీ చైర్మన్ చెంచల బాబు యాదవ్ మాట్లాడుతూ ఉలవపాడు మండలంలో బిసిల జనాభా ఎక్కువగా ఉందని, ఇక్కడి నుంచే బీసీలు సమర శంఖం పూరించి తెలుగుదేశం పార్టీ గెలుపుకు నాంది పలకాలని పిలుపునిచ్చారు. మండల పార్టీ అధ్యక్షులు రాచగర్ల సుబ్బారావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి మోసాన్ని బీసీలు ఇప్పటికే గ్రహించారని, రాబోయే ఎన్నికల్లో బీసీలంతా తెలుగుదేశం పార్టీకి మద్దతు పలుకుతారని తెలిపారు. రాష్ట్ర బీసీ సెల్ కార్య నిర్వాహక కార్యదర్శి చిలకపాటి మధు మాట్లాడుతూ బీసీలంతా పార్టీలకతీతంగా ఏకం కావలసిన సమయం వచ్చిందని, జగన్మోహన్ రెడ్డి అరాచక పాలనకు స్వస్తి పలికి, అభివద్ధి సంక్షేమానికి ఆద్యుడైన చంద్రబాబు నాయుడు గారి పరిపాలన తెచ్చుకుందామని పిలుపునిచ్చారు. ఆప్కో మాజీ చైర్మన్ కొండూరు పాల్ శెట్టి, ముదిరాజ్ సాధికారికత కన్వీనర్ పి.ఎల్. రావు, రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గంజాం రాఘవేంద్ర, నెల్లూరు పార్లమెంట్ బీసీ సెల్ అధ్యక్షులు కప్పిర శ్రీనయ్య, జిల్లా వడ్డెర సాధికారికత కన్వీనర్ ఉప్పు భాస్కర్, నూర్ భాషా సాధికారికత జిల్లా కన్వీనర్ షేక్ సుభాన్, అగ్నికుల క్షత్రియ జిల్లా సాధికారికత కన్వీనర్ జ్ఞానేంద్ర, రాష్ట్ర మత్స్యకార సాధికారికత సభ్యుడు సోమంగారి రమణయ్య, యాదవ సాధికార జిల్లా కన్వీనర్ చీక్కుర్తి రవీంద్ర బాబు తదితరులు సదస్సులో మాట్లాడారు. ఉలవపాడుకు చెందిన షేక్ ఖాజా రహంతుల్లా, ఇంటూరి నాగేశ్వరరావు సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మద్దసాని కష్ణ, మండల బీసీ సెల్ అధ్యక్షులు ఒగుబోయిన యానాది, నాయకులు షేక్ బాజీ, పోలుబోయిన శ్రీనివాసులు, అమ్మనబ్రోలు మాధవ, కన్నా ప్రసాద్, బాలమురళి, కొల్లి శేషయ్య, మిరియం మల్లికార్జున, ఎందేటి శీను, సన్నిబోయిన ప్రభావతమ్మ, బెల్లంకొండ సుబ్బరత్తమ్మ, బడితల శివ, మందాడి హనుమంతరావు, మద్దసాని మహేంద్ర, చాతల భాస్కర్, మద్దసాని నవీన్, గొత్తుల జనార్ధన్, అమ్మనబ్రోలు శీను, ఎందేటి హరిబాబు, కొల్లి వెంకటరమణ, మద్దెల శ్రీధర్, మల్లవరపు శీను, గొల్లపోతు యానాది, పంతంగి బాలకృష్ణ ఉన్నారు.



మాట్లాడుతున్న ఇంటూరి నాగేశ్వరరావు

' ఆడుదాం ఆంధ్ర ' పోటీలు

ప్రజాశక్తి-కందుకూరు : ఆడుదాం ఆంధ్ర ఆటలను ఎంఎల్‌ఎ మానుగుంట మహీధర్ రెడ్డి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా మహీధర్ రెడ్డి మాట్లా డుతూ క్రీడా స్ఫూర్తితో విచ్చేసిన టువంటి క్రీడాకారులకు కార్యక్రమాన్ని గత కొద్ది రోజులుగా నిర్వహిస్తున్న పీడీలకు ఈ కార్యక్రమాన్ని పర్యవేక్షిస్తున్న మున్సిపల్ కమిషనర్ ఎస్ మనోహర్‌కి ఎం డి ఓ పి విజయ శేఖర్ కు ఆయన అభినందనలు తెలిపారు.



ఎస్‌ఐ, సిఐ బాధ్యతలు స్వీకరణ

ప్రజాశక్తి-గుడ్లూరు : గుడ్లూరు సర్కిల్ సిఐగా బివి సుబ్బారావు, ఎస్‌ఐగా బి లక్ష్మణరావు గుడ్లూరు పోలీస్ స్టేషన్ కి బుధవారం చేరుకుని విధుల్లో చేరారు అనంతరం కందుకూరు డీఎస్పీ కార్యాలయానికి చేరుకొని వీధిలో చేరినట్టు తెలిపారు.

సబ్ కలెక్టర్‌ను కలిసిన 'ఇంటూరి'

ప్రజాశక్తి-కందుకూరు : కందుకూరు సబ్ కలెక్టర్ విద్యాధరిని బుధవారం కందుకూరు నియోజకవర్గ టిడిపి ఇన్‌ఛార్జి ఇంటూరి నాగేశ్వరరావు మర్యాదపూర్వకంగా కలిశారు. పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, ఇతర నాయకులు ఆయన వెంట ఉన్నారు.

విద్యార్థులకు క్విజ్ పోటీలు

ప్రజాశక్తి -ఉలవపాడు : ఉలవపాడులో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం జాతీయ ఓటర్ల దినోత్సవం జరిగింది. ఈ సందర్భంగా క్విజ్ పోటీలు నిర్వహించారు. మండల విద్యాశాఖ అధికారి ఎం. వి ప్రసాదరావు, పి.వెంకటరమణ, డిటి వి.వీరయ్య ఆధ్వర్యంలో పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయుడు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.


బోరుకు మరమ్మతులు

ప్రజాశక్తి వార్తకు స్పందన

ప్రజాశక్తి -వలేటివారిపాలెం : మండలంలోని కాకర్ల పాలెం గ్రామంలో రాములవారి గుడి సమీపంలో ఉన్న బోరు మరమ్మతులకు గురైంది. దీనిపై ప్రజాశక్తిలో 'బోరుకు మరమ్మతులు చేయాలి' అని కథనం వచ్చింది. దీనిపై స్పందించిన సంబంధిత అధికారులు బోరు మెకానిక్ బ్రహ్మయ చేత ఆ బోరుకు మరమ్మతులు చేయించారు.

'బాబు ష్యూరిటీ -భవిష్యత్తుకు గ్యారెంటీ'

పొదలకూరు : సోమశిల దక్షిణ కాలువ, కండలేరు ఎడమ కాలువ ద్వారా వేల ఎకరాలకు నీరు అందక రైతులు అల్లాడుతుంటే మంత్రి కాకాణికి రైతుల సమస్యల గురించి ఆలోచించే తీరిక లేదని టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి విమర్శించారు.బుధవారం మండలంలోని ఆర్.వై పాలెం గ్రామంలో బాబు ష్యూరిటీ భవిష్యత్తుకు గ్యారంటీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి తిరిగి కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సోమిరెడ్డి మాట్లాడారు. ఆర్.వై పాలెం టిడిపి నాయకులు నల్లగంగు వెంకటేశ్వర రెడ్డి, అల్లం దశయ్య, మందపల్లి ప్రవీణ్ ,నల్లగంగు వినయ్ కుమార్ రెడ్డి ,అట్ల గోపాల్ రెడ్డి, జనసేన నాయకులు దాసినేటి అనిల్ కుమార్, బండి మనోజ్ కుమార్, పసుపులేటి ప్రసాద్ ,మహేష్ ,చిలకల భాస్కర్, రాంబాబు ,రవి ,గిరీష్ పొదలకూరు మండల టిడిపి అధ్యక్షులు తలచీరు మస్తాన్ బాబు, పట్టణ అధ్యక్షులు బొద్దులూరు మల్లికార్జున్ నాయుడు, కె. వెంకటేశ్వర్లు నాయుడు ,పులిపాటి వెంకటరత్నం నాయుడు, అక్కెం.సుధాకర్ రెడ్డి, కోడూరు పెంచల భాస్కర్ రెడ్డి ,బోగోలు భాస్కర్ రెడ్డి, ఎస్.కె. జమీర్ భాష అరుణ, సుగుణమ్మ ఉన్నారు.



పొదలకూరులో మీడియాతో మాట్లాడుతున్న సోమిరెడ్డి

నెల్లూరు సిటీ : నెల్లూరు నగరాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు నారాయణ అహర్నిశలు కృషి చేశారని, అభివృద్ధి చేసే సత్తా ఆయనకే ఉందని డాక్టర్ పి సింధూర నారాయణ పేర్కొన్నారు. నెల్లూరు నగరం 46వ డివిజన్‌లోని ఎంవి అగ్రహారం తదితర ప్రాంతాల్లో బాబు ష్యూరిటీ – భవిష్యత్తు గ్యారెంటీ కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఆమె వెంట స్థానిక నాయకులు ఉన్నారు.

రైతులకు సూచనలు



ప్రజాశక్తి-వరికుంటపాడు : క్షేత్ర సందర్శనలో భాగంగా వరికుంటపాడు మండలంలో సాగు చేసుకుంటున్న వరి పంటలను బుధవారం మండల వ్యవసాయ అధికారి వి.రవికుమార్ సందర్శించి రైతులకు సూచనలు సలహాలు అందజేశారు. ఈ సందర్భంగా జి.కొండారెడ్డిపల్లిలో సాగు చేస్తున్న వరి రైతులతో మాట్లాడుతూ ఎరువుల యాజమాన్యంలో భాగంగా పశువుల ఎరువు, పచ్చిరొట్ట ఎరువు, ఆకులలు వంటి జీవన ఎరువులను వాడుతూ రసాయనిక ఎరువుల వాడకాన్ని కొంత మేర తగ్గించి సమగ్ర పోషక యాజమాన్యం పాటించినట్లయితే చీడపీడల సమస్యలను అదుపులో ఉంచుకోవచ్చని తెలిపారు. కార్యక్రమంలో వివిఎ చంద్రశేఖర్, శారద, హరినాథ్ పాల్గొన్నారు.

ఆర్థిక బకాయిలు వెంటనే చెల్లించాలి



ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్ : ఉద్యోగులకు ప్రభుత్వం చెల్లించాల్సిన ఆర్థిక బకాయిలు చెల్లింపు కోసం బిటిఎ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు మూడు దశల పోరాటంలో భాగంగా బుధవారం ఆత్మకూరు మండల, డివిజన్ అధికారులకు ఆత్మకూరు డివిజన్ బిటిఎ నాయకులు వినతిపత్రాలు సమర్పించారు. కార్యక్రమంలో బిటిఎ రాష్ట్ర వైస్ ప్రెసిడెంట్ ఆర్.వెంకటేశ్వర్లు, మండల అధ్యక్షులు బి.కొండయ్య, ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఎం.ప్రసాద్, అనంతసాగరం మండల అధ్యక్షులు బి.వాలయ్య, సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకటరమణ, బిటిఎ నాయకులు స్వేచ్ఛకుమార్ పాల్గొన్నారు.

10న ప్రవేశ పరీక్ష

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని కృష్ణాపురం జవహర్ నవోదయ విద్యాలయంలో 9, 11వ తరగతులలో ఖాళీగా ఉన్న సీట్లకు ఫిబ్రవరి 10న ఉదయం 11నుండి 1.30గంటల వరకు నవోదయ విద్యాలయం కృష్ణాపురం, ఉదయగిరి, దుత్తలూరు, నందిపాడు ప్రభుత్వ పాఠశాలలో పరీక్షలు జరుగుతాయని ప్రిన్సిపాల్ ఎస్.శ్రీనివాసరావు తెలియజేశారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు హాల్ టికెట్లను ఆన్‌లైన్ www.navodaya.gov.In వెబ్‌సైట్ ద్వారా రిజిస్ట్రేషన్ నెంబర్, పుట్టిన తేదీ ఉపయోగించి డౌన్‌లోడ్ చేసుకోవచ్చన్నారు. ప్రవేశ పరీక్షకు హాజరయ్యే విద్యార్థిని విద్యార్థులు పరీక్ష కేంద్రానికి ఉదయం 10గంటల లోపు చేరుకోవాలని ప్రిన్సిపాల్ తెలిపారు. మరిన్ని వివరాలకు హెల్ప్ డెస్క్ 89850 07588, 8106898817, 9493514644 నెంబర్లను సంప్రదించాలన్నారు.

వ్యవసాయ అధికారి ఆకస్మిక తనిఖీలు



ప్రజాశక్తి-ఉదయగిరి : మండల వ్యవసాయ అధికారి పురుగు మందుల దుకాణాలను ఆంజనేయ నాయక్ ఆకస్మిక తనిఖీ చేశారు. బుధవారం మండలంలో ఆయన ఎరువుల దుకాణాలను తనిఖీలో భాగంగా దుకాణాల ఇన్వాయిస్ బిల్ బుక్కులు స్టాక్ రిజిస్టర్లను పరిశీలించారు. ముఖ్యంగా దుకాణంలో నిర్మూలన చేసిన గ్లైఫోసేట్ మందు అమ్మకాలు జరుగుతున్నాయా లేదా అని ఎరువుల దుకాణాలను తనిఖీ చేశారు. నిర్మూలించిన గడ్డి మందులు దుకాణ యాజమానులు అమ్మరాదని ఆ మందును ఎవ్వరైనా బ్యాండ్ చేశారని వాటి అమ్మకాలు జరిపితే కఠిన చర్యలు తప్పవని దుకాణ యాజమాన్యాన్ని హెచ్చరించారు. కార్యక్రమంలో ఎఇఒ రాజశేఖర్, దుకాణ యాజమానులు పాల్గొన్నారు.

ఆసరా పేరుతో సిఎం జగన్ మోసం



ప్రజాశక్తి-ఉదయగిరి : ఆసరా పేరుతో ద్వాక్రా మహిళలకు జగన్ ప్రభుత్వం టోపీ పెట్టిందని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచల బాబు యాదవ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా బుధవారం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆసరా పథకాన్ని నీరుగార్చి ఆసరా పథకంతో మహిళలకు టోపీ పెట్టారని విమర్శించారు. చంద్రబాబు నాయుడు పరిపాలనలో కోటి మంది మహిళలకు ఒక్కొక్కరు రూ.20వేలు లబ్ది పొందారని జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో కోటి 14 లక్షల డ్వాక్రా ద్వారా మహిళలు ఉంటే 79 లక్షలకు కుదించి 15000 మాత్రమే చేశారని ధ్వజమెత్తారు. ఈ రకంగా 35 లక్షల మందికి మొండి చేయి చూపారని, మద్యం రేట్లు మూడు రెట్లు పెంచి రెండు లక్షల విలువ గల నాసిరకం మద్యం అమ్ముతున్నారని భార్యాబిడ్డలకు చెందవలసిన నగదు జగన్మోహన్ రెడ్డి మద్యం రూపంలో దోచుకుంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే చంద్రబాబు నాయుడు ఐదు లక్షల వరకు సున్నా వడ్డీకి రుణాలు మంజూరు చేస్తే మూడు లక్షలకు తగ్గించి మోసం చేశారని దుయ్యబట్టారు. ద్వాక్రా మహిళలను మోసం చేసిన జగన్ ప్రభుత్వానికి 2024లో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు.

ఆసరా నిధులు విడుదల



ప్రజాశక్తి-కావలి రూరల్ : కావలి మండల పరిధిలోని ఎంపిడిఒ కార్యాలయం లో బుధవారం వైఎస్ఆర్ ఆసరా నాలుగో విడత నిధులు విడుదల కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు బీద మస్తాన్ రావు పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న పొదుపు మహిళా సంఘాలు 2019 ఏప్రిల్ నాటికి తీసుకున్న రుణాల మొత్తం నాలుగు విడతలుగా ప్రభుత్వం తీర్చే విధంగా వైఎస్ఆర్ ఆసరా పథకాన్ని చేపట్టారన్నారు. అందులో భాగంగా 4వ విడతలుగా రాష్ట్రవ్యాప్తంగా రూ.25, 571 కోట్లు ఆర్థిక సాయం మంజూరుకు మంగళవారం శ్రీకారం చుట్టారన్నారు. అందులో భాగంగా కావలి పట్టణానికి సంబంధించి 4వ విడత 1153 ద్వాక్రా సంఘాలకు రూ.8,706లక్షలు వారి ద్వాక్రా మహిళల పొదుపు ఖాతాల్లో జమ చేయడం జరిగిందని, అలాగే కావలి రూరల్ మండలానికి సంబంధించి 4వ విడత 1128 డ్వాక్రా సంఘాలకు 8,96 కోట్ల పొదుపు సంఘాలు వారి పొదుపు ఖాతాలో జమ చేయడం జరిగిందని తెలిపారు. పాత బకాయిలున్నా కూడా వడ్డీతో సహా అందించడం వల్ల మహిళా సంఘాలు అన్ని ఆర్థికంగా బలోపేతమై వారు ఆర్థికంగా అభివృద్ధి చెందుతారని తెలిపారు. కార్యక్రమంలో ఆర్డిఓ శీనానాయక్, మున్సిపల్ కమిషనర్ శ్రావణ్ కుమార్, మెప్మా పీడీ రవీంద్రబాబు, ఆసరా ఏరియా కోఆర్డినేటర్ మధు సూదన్, ఆసరా పరిశీలకులు రవికుమార్, మెప్మా భారతి, ఎపిఎం శాంతారావు, కేతిరెడ్డి శివ కుమార్ రెడ్డి, ఎంపిపి చైర్మన్ సన్నిబోయిన ప్రసాద్ యాదవ్, జెడ్‌పిటిసి జంపాని రాఘవులు, కుమ్మరపూడి వెంకట నారాయణ, జనిగల మహేంద్రయాదవ్, మాజీ కౌన్సిలర్లు పాల్గొన్నారు.

భోజన ప్యాకెట్లు వితరణ



ప్రజాశక్తి-కావలి : కావలి పట్టణం వెంగళరావు నగర్లోని సంయుక్త సేవా సంస్థ కార్యాలయంలో సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు సుధీర్ ఆధ్వర్యంలో బుధవారం కావలి పట్టణం నివాసులు, నంది అవార్డు గ్రహీత, సేవామూర్తి, రచయిత, మొదటిసారి కావలిలో ఫొటో స్టూడియో పెట్టి ఎంతో మంది మన్ననలు పొందిన కీర్తిశేషులు వెంకటసుబ్బారావు 90వ జయంతి సందర్భంగా నిరుపేద వృద్ధులకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సతీమణి శేషకుమారి, కుమార్తె మేధా నృత్య కళా నిలయం వ్యవస్థాపకురాలు సరయు- అల్లుడు కె.లీలాకృష్ణ, కొడుకు వివ స్టూడియో ప్రొప్రైటర్ మల్లిక్, కోడలు కృష్ణవేణి, చిన్న కుమార్తె సంధ్య, అల్లుడు శ్రీనివాస్ మనవడు మనవరాళ్లు విశాల్, గీతిక హాసిని, లోహిత్, హేమచరణ్‌లు పాల్గొని ఈ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో విశ్రాంత బిసి వెల్ఫేర్ ఆఫీసర్ షేక్ బాదర్ భాషా, బివి రత్నమ్మ ఫౌండేషన్ అధ్యక్షుడు ఎమ్ఎవిఎస్ ప్రసాదరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా షేక్ బాదర్ భాషా, ఎమ్ఎవిఎస్ ప్రసాదరావు మాట్లాడుతూ వెంకట సుబ్బారావు మంచి రచయిత అని ఆధ్యాత్మికంలో, దేవతామూర్తుల చరిత్రలు రచించిన, కావలిలో మొట్టమొదటిసారి వీడియో గ్రాఫర్‌గా ఉద్యోగం పెట్టిన వారిని, సామాజిక సేవా తత్పరుడని, నంది అవార్డు గ్రహీతని గుర్తుచేశారు. ఆటువంటి మంచివారు నేడు లేకపోవడం బాధాకరమన్నారు. వారి కుటుంబ సభ్యులు ప్రగాఢ సానుభూతి తెలిపారు. నేడు ఆయన రెండో వర్ధంతి సందర్భంగా పేదలకు దుప్పట్లు, భోజనం ప్యాకెట్లు వితరణ చేయడం సంతోషంగా ఉందని తెలిపారు.

ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా..



ప్రజాశక్తి-జలదంకి : ప్రజాసేవ చేయడానికి రాజకీయాలలోకి వచ్చానని ఉదయగిరి వైసిపి సమన్వయకర్త మేకపాటి రాజగోపాల్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం జలదంకి జెడ్‌పి పరిషత్ గ్రౌండ్లో వైఎస్ఆర్ ఆసరా సంబరాలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి, యువనేత అభినవ్ రెడ్డి హాజరయ్యారు. కార్యక్రమంలో సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కుమదన్మోహన్ రెడ్డి, జెడ్‌పిటిసి శివలీలమ్మ, జలదంకి మండల సచివాలయాల కన్వీనర్ లక్ష్మీకాంత్ రెడ్డి ఇందిరమ్మ, సర్పంచ్ చలంచర్ల అనురాధ, జిల్లా ఎస్సీ సెల్ జనరల్ సెక్రెటరీ దామెర్ల దేవదాసు, రావిప్రసాద్ నాయుడు, తమ్మినేని సతీష్ బాబు, బోడి మల్ల కృష్ణారెడ్డి, తహశీల్దార్ బివి రమణారావు, ఎపిఎం శేషారెడ్డి, ఎపిఎం శ్రీధర్ రావు, మండలంలోని వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు, పొదుపు సంఘాల సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

క్రీడాకారుల ఉత్తేజానికి 'ఆడుదాం ఆంధ్రా'

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్



క్రీడాకారులతో ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి, జెసి కూర్మనాథ్

యువతలో ఆరోగ్యకరమైన జీవనశైలిని ప్రోత్సహించే లక్ష్యంతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆడుదాం ఆంధ్రా లాంటి క్రీడా సంబరాన్ని నిర్వహిస్తున్నారని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి అన్నారు. బుధవారం ఆత్మకూరు పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఆడుదాం ఆంధ్రా నియోజకవర్గ స్థాయి పోటీలను జిల్లా జాయింట్ కలెక్టర్ రోణంకి కూర్మనాథ్, ట్రైనీ కలెక్టర్ సంజనా సిన్హా , ఆత్మకూరు ఆర్డిఒ మధులతలతో కలసి ఆయన లాంఛనంగా ప్రారంభించారు. తొలుత క్రీడాకారుల వద్ద గౌరవ వందనాన్ని స్వీకరించిన ఎంఎల్ఎ మేకపాటి క్రీడాజ్యోతిని వెలిగించి పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి మాట్లాడుతూ పాఠశాలలు, కళాశాలలకే పరిమితమైన క్రీడా పోటీలను గ్రామ స్థాయికి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించే లక్ష్యంతో ఇప్పటి వరకు దేశంలో మరెవ్వరూ చేయలేని విధంగా ఇలాంటి క్రీడా సంబరాన్ని ఏర్పాటు చేశారని, అధికారులతో పాటు ప్రజాప్రతినిధులు, స్థానిక నాయకులు క్రీడాకారులను ప్రోత్సహించి నియోజకవర్గ స్థాయికి వచ్చేలా చూశారని, ఈ క్రీడాకారులే జిల్లా, రాష్ట్రస్థాయి క్రీడాపోటీల్లో పాల్గొనేలా వారికి మరింత ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. ఆత్మకూరు నియోజకవర్గంలోని 93 సచివాలయాల పరిధిలోని క్రీడాకారులు తమలోని ప్రతిభను ప్రదర్శించి మండల స్థాయికి, అనంతరం నియోజకవర్గస్థాయికి ఎదిగారని, సంగం మండలం దువ్వూరులో కబడ్డీ మంచి క్రీడాకారులు ఉన్నారని తెలిసిందని, ఇలాంటి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఈ క్రీడా సంబరమని పేర్కొన్నారు. క్రీడాభివృద్ధి కోసం ముఖ్యమంత్రి జగనన్న చేస్తున్న ఇలాంటి ప్రోత్సాహాన్ని చూసి ఈ ప్రాంత క్రీడాకారులకు ప్రోత్సాహకంగా రూ.10 లక్షలు అందచేసేలా కృషి చేస్తామన్నారు. ప్రతీ క్రీడాకారుడు గ్రామీణ ప్రాంత క్రీడాకారులను ప్రోత్సహించాలన్నారు. అనంతరం పట్టణం లోని మేకపాటి గౌతమ్‌రెడ్డి మెమోరియల్ బస్ టెర్మినల్ వద్ద అభిరామ్ ఆసుపత్రి వారి సౌజన్యంతో అందజేసిన ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్‌రెడ్డి డ్రైవర్లకు అందజేశారు. పేద మధ్యతరగతి ప్రజలు ఎక్కువ ఉపయోగించే వారి సొంత వాహనం ఆర్టీసి బస్సులేనని వారికి డ్రైవర్లు ఇతర సిబ్బంది ఎలాంటి ఇబ్బంది కలగకుండా సేవలు అందించాలని ప్రయాణికులకు ఎవరైనా ఏదైనా జరిగితే వెంటనే ఫస్ట్ ఎయిడ్ కిట్లను ఉపయోగించి చాలని అనంతరం ప్రభుత్వ వైద్యశాలకు తరలించేలా సేవలు అందించాలన్నారు. అనంతరం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని ఎల్ఆర్‌పల్లి పట్టణ ప్రగతి యానిమేటర్ సౌజన్యంతో ఏర్పాటు చేసిన కంప్యూటర్ ఎంటర్‌ప్రైజ్ కేంద్రాన్ని ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి, మెప్మా మహిళలు పట్టణ సమాఖ్య నాయకులతో కలిసి లాంఛనంగా ప్రారంభించారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆర్థిక అభివృద్ధి కోసం వారికి ఎన్నో అవకాశాలు కల్పిస్తున్నారని రుణ సహాయాలను అందజేసే వారిని ప్రోత్సహిస్తున్నారన్నారు. రుణాలు పొందిన మహిళలు స్వయం ఉపాధి దిశగా అడుగులు వేసి ఆర్థికంగా అభివృద్ధిలోకి రావాలని కోరుతున్నామని సందర్భంగా నిర్వాహకులను ఎంఎల్ఎ అభినందించారు. పట్టణ పేదరిక నిర్మూలన సంస్థ ఆధ్వర్యంలో యూనిసెఫ్ వారి సౌజన్యంతో ఆత్మకూరు పురపాలక సంఘం వద్ద ఏర్పాటు చేసిన హ్యాండ్ వాష్ స్టేషన్‌ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రజా ప్రతినిధులతో అధికారుల తో కలిసి శుభ్రం చేసుకున్నారు. అనంతరం ఆత్మకూరు మున్సిపల్ పరిధిలోని అర్బన్ ప్రైమరీ హెల్త్ కేర్ సెంటర్‌లో నిర్వహిస్తున్న రెండో విడత జగనన్న ఆరోగ్యసురక్ష ఎంఎల్ఎ మేకపాటి విక్రమ్ రెడ్డి పరిశీలించారు. వైద్యాధికారులను ప్రజలకందుతున్న వైద్య సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంపిపి కేత వేణుగోపాల్ రెడ్డి అధ్యక్షత వహించారు. జెసిఎస్ ఇన్చార్జ్ డాక్టర్ సిహెచ్ అనిల్‌కుమార్, మున్సిపల్ చైర్‌పర్సన్ గోపారం వెంకట రమణమ్మ, ఇందూరు వెంకటరమణమ్మ, కొండా వెంకటేశ్వర్లు, సిండికేట్ ఫార్మర్ సొసైటీ చైర్మన్ సానా వేణుగోపాల్ రెడ్డి, బట్టేపాడు పిఎసి చైర్మన్ బొమ్మిరెడ్డి రవికుమార్ రెడ్డి, కౌన్సిలర్లు కామాక్షి నాయుడు, కొప్పోలు రమాదేవి, తోకల తిరుపతమ్మ, చెరుకూరి శ్రీనివాసులు నాయుడు, సయ్యద్ జమీర్, కొప్పోలు చిన్నపరెడ్డి, గడ్డం శ్రీనివాసులురెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, అనంతలక్ష్మి, పిఇటి, తిరుపతయ్య, తదితరులున్నారు.


తహశీల్దార్ సస్పెన్షన్

ప్రజాశక్తి-వరికుంటపాడు

వరికుంటపాడు మండల తహశీల్దార్‌గా అదనపు బాధ్యలు నిర్వహిస్తున్న డిప్యూటీ తహశీల్దార్ మల్లికార్జున రావును విధుల నుండి తొలగిస్తూ జిల్లా జాయింట్ కలెక్టర్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు. డిప్యూటీ తహశీల్దార్‌గా ఉంటూ తహశీల్దార్‌గా అదనపు బాధ్యతలు నిర్వహిసున్న ఆయన విధులలో నిర్లక్ష్యం వహిస్తూ బాధ్యత కలిగి ఉండక పోవడంపై క్రమశిక్షణ రాహిత్యంపై శాఖాపరమైన చర్యలు తీసుకునే క్రమంలో విధుల నుండి తప్పించినట్లు తెలిసింది. ప్రభుత్వ రీసర్వేలో కూడా ఈయన రైతులను ఇబ్బంది పెట్టినట్లు ఆరోపణలు వచ్చాయి. మండలంలో రైతులు తహశీల్దార్ వైఖరిపై అసంతృప్తి వ్యక్తం చేసేవారని ఈ నేపథ్యంలో తహశీల్దార్ సస్పెండ్ కావడం జరిగిందని మండల ప్రజలు అంటున్నారు. వరికుంటపాడుకు ఇన్‌ఛార్జి తహశీల్దార్‌గా కొండాపురం తహశీల్దార్ శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు.

'శ్రీ సాయి'లో రక్తదానం

ప్రజాశక్తి-కావలి



జమ్మల పాలెం గ్రామంలోని శ్రీ సాయి స్కూల్ ఆఫ్ నర్సింగ్‌లో రక్తదానంపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ స్కూల్ కరెస్పాండెంట్ గోసల గోపాల్ రెడ్డి, రెడ్‌క్రాస్ రక్తకేంద్రం నిర్వహణ కమిటీ సభ్యులు కె హరినారప రెడ్డి రక్తదానంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా 80మంది విద్యార్థినులకు రక్తగ్రూపు పరీక్షలు నిర్వహించగా, 12మంది స్వయంప్రేరణతో రక్తదానం చేశారు.

రైతులతో ఆర్‌డిఒ సమీక్ష

ప్రజాశక్తి-ఉదయగిరి



మాట్లాడుతున్న ఆర్‌డిఒ మధులత

దుత్తలూరు నుండి సీతారామ పురం వరకు ఎన్‌హెచ్ 167 బిజి హైవే నిర్మాణంలో భూమి కోల్పోయిన కుర్రపల్లి రైతులతో ఆత్మకూరు ఆర్‌డిఒ మధులత సమావేశం నిర్వహించారు. బుధవారం శకునాలపల్లి సచివాలయంలో ఆమె రైతులతో మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం రైతులకు రావాల్సిన నష్టపరిహారం భూమి కోల్పోయిన ప్రతి రైతుకు అందుతాయని నష్టపరిహారం పెంపుపై సంబంధిత అధికారులకు నివేదికను అందజేస్తామని తెలిపారు. తమవంతుగా భూమి కోల్పోయిన రైతుల కుటుంబాలు ఆదుకునేందుకు తమవంతు కృషి చేస్తామన్నారు. తహశీల్దార్ సానా శ్రీనివాసులు రెడ్డి, రైతులు పాల్గొన్నారు.

కుక్కలకు వింతవ్యాధి

ప్రజాశక్తి-సీతారామపురం : మండలంలోని సీతారామపురం, గుండుపల్లి గ్రామాలలోని కుక్కలకు వింత వ్యాధి వచ్చింది. ముందుగా కుక్క తలపై ఓ చిన్న పుండు ఏర్పడి క్రమేణా తల మొత్తం పుండ్లు వ్యాపించి చర్మం తొలగిపోయి తదుపరి దెబ్బతిన్న తల నుండి చీము రక్తం వచ్చి క్రమేనా చనిపోవడం జరుగుతున్నాయి. అయితే గ్రామాలలోని కుక్కలకు వచ్చిన ఈ వ్యాధి గ్రామస్తులు భయాందోళనలకు గురవుతున్నారు. కుక్కలలో సోకిన ఈ గుర్తుతెలియని జబ్బు ప్రజలకు కూడా వ్యాపిస్తుందేమోనని దాని వలన ప్రజలకు ఏవైనా అనారోగ్య సమస్యలు తలెత్తుతాయోనని ప్రజలు భయపడుతున్నారు. కుక్కలపై వాలిన దోమలు ఈగల వల్ల కుక్కలకు వ్యాపించిన వైరస్ ప్రజలకు వ్యాపిస్తుందేమోనని భయపడుతున్నారు. కాబట్టి కుక్కలలో వచ్చిన వింత వ్యాధిని గుర్తించి ఆ వైరస్‌ను నియంత్రించేందుకు అధికారులు చొరవ చూపాలని ప్రజలు కోరుతున్నారు.



ప్రభుత్వ నిర్ణయంపై హర్షం

ప్రజాశక్తి-బిట్రగుంట : అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లుకు 42 రోజులుగా న్యాయమైన కోర్కెలను పరిష్కరిస్తూ ప్రభుత్వం అంగీకారం తెలిపిందని బోగోలు మండల సిపిఎం కార్యదర్శి తుమ్మల వెంకయ్య, సిఐటియు మండల కార్యదర్శి చల్ల నరహరి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బోగోలు సిపిఎం కార్యాలయం లో బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించి వారు మాట్లాడారు. అంగన్‌వాడీ వర్కర్లు హెల్పర్లు 42 రోజులుగా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వం వారి న్యాయమైన కోరికలను తీర్చేందుకు ఒప్పుకోవడంపై హర్షం వ్యక్తం చేశారు. అంగన్వాడి వర్కర్ల, హెల్పర్లుపై ఎస్మా చట్టాన్ని విధించినా ఉద్యమం ఆపకుండా కొనసాగించి వారి న్యాయమైన కోరికలను తెచ్చుకున్నారని, ప్రభుత్వం వారి న్యాయమైన కోర్కెలను అంగీకరించినందుకు ముఖ్య మంత్రి జగన్మోహన్ రెడ్డికి, మంత్రులకు ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలుపుతున్నామన్నారు. సిపిఎం కడనూతల శాఖ సభ్యులు పొట్లూరి శ్రీనివాసులు, వినయ్, అహ్మద్, సిపిఎం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌టిసి కార్మికులకు అండగా ఉంటా..

ప్రజాశక్తి-కావలి



ఎంఎల్‌ఎను సన్మానిస్తున్న సిబ్బంది

ఆర్‌టిసి కార్మికులు రాష్ట్రస్థాయిలో ప్రతిభను నిరూపిస్తున్నారని, కావలి డిపో కార్మికులకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎంఎల్‌ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. కావలి డిపో లో ఘనంగా డ్రైవర్స్ డే ఇంధన పొదుపులోనూ, ప్రమాదరహిత డ్రైవింగ్‌లోనూ కావలి డిపోకు రాష్ట్రస్థాయిలో గుర్తింపు తెచ్చిన కావలి డిపో డ్రైవర్లు, ఇతర సిబ్బంది తనకెంతో గర్వకారణమని ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్‌కుమార్ రెడ్డి పేర్కొన్నారు. జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవాలలో భాగంగా బుధవారం ఎపిఎస్ ఆర్‌టిసి కావలి డిపో గ్యారేజీలో డ్రైవర్స్ డేను ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఎంఎల్ఎ ప్రతాప్‌కుమార్ రెడ్డి, రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కుప్పం ప్రసాద్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ వందలాది కిలోమీటర్లు బస్సును నడుపుతూ, ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానం చేరుస్తున్న డ్రైవర్లపై సానుభూతి, కృతజ్ఞత కలిగి ఉండాలన్నారు. ముఖ్యమంత్రి జగనన్న ఆర్‌టిసి కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తింపు కలుగజేయడం చారిత్రాత్మక నిర్ణయమన్నారు. కావలి డిపో డ్రైవర్లు ప్రతీ సంవత్సరం ప్రమాదరహిత డ్రైవింగ్, ఇంధనపొదుపులో అవార్డులు సాధించిన వార్తలు తనకు ఎంతో సంతోషాన్ని కలిగిస్తుందన్నారు. కావలి డిపో సిబ్బందికి అన్నీ వేళలా, అన్నీ అవసరాలలోనూ అండగా ఉంటానని హామీనిచ్చారు. కార్యక్రమానికి అధ్యక్షత వహించిన కావలి డిపో మేనేజర్ రాపూరు శ్రీనివాసులు మాట్లాడుతూ ఇటీవల కావలి పట్టణంలో డ్రైవర్ పై దాడి జరిగినప్పుడు ఎంఎల్ఎ చూపిన చొరవ కారణంగా నిందితులు వెంటనే బందించబడ్డారన్నారు. ఎంఎల్ఎ సూచనలతో అధికంగా బడి బస్సులు నడుపుతున్నామని వివరించారు. కార్యక్రమంలో అత్యధిక ఇందన పొదుపు సాధించిన 25మంది డ్రైవర్లను ప్రశంసపత్రం, శాలువాలతో ఘనంగా సత్కరించారు. శాసనసభ్యులు రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డిని పలు కార్మికసంఘాల నాయకులు సత్కరించారు. కార్యక్రమంలో ఎంఎంసి చైర్మన్ ప్రసాద్, జెడ్‌పిటిసి జంపానీ రాఘవులు, వైసిపి నాయకులు జెనిగల్ల మహేంద్ర, మాజీ కౌన్సిల్లర్లు అమరా వేదగిరి సుబ్బారాయుడు గుప్త, గంధం ప్రసన్నాంజనేయులు, కామరాజు, షాహుల్, కావలి డిపో అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) కెవిఆర్ బాబు, అసిస్టెంట్ ఇంజనీర్ (మెకానికల్) ఎస్‌కె ఖాజామొహిద్దీన్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ డి రవిప్రకాష్, యాస్క్ యం మస్తాన్, కేవీ రమణయ్య, చెంచురామయ్య, వెంకటేశ్వర్లు,రఘునాథరెడ్డి, రవూఫ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

వెంకటసుబ్బమ్మ మృతి
- సిపిఎం నివాళులు



ప్రజాశక్తి-అనంతసాగరం : మండలంలోని లింగంగుంట గ్రామ సిపిఎం సీనియర్ సభ్యులు జడపల్లి వెంకటరత్నం తల్లి వెంకట సుబ్బమ్మ మంగళవారం మధ్యాహ్నం హైదరాబాద్‌లో మరణించారు. ఆమె అంత్యక్రియలు స్వగ్రామమైన లింగంగుంట గ్రామంలో బుధవారం జరిగిన అంత్యక్రియలలో సిపిఎం జిల్లా కార్యదర్శి మూలం రమేష్ పాల్గొన్నారు. సిపిఎం జిల్లా కార్యదర్శి రమేష్ మాట్లాడుతూ వెంకటసుబ్బమ్మ సిపిఎంపై సానుభూతితో ఉండేవారిని, తన ముగ్గురు కొడుకులు ప్రయోజకులు అయ్యి సమాజంలో గుర్తింపు పొందడంలో ఆమె కృషి గొప్పదన్నారు. ఆమె పెద్ద కొడుకు వెంకటరత్నం సిపిఎం పార్టీలో పని చేయడానికి ఆమెతల్లి ప్రోత్సహించేవారన్నారు. ఆమె మరణం వారి కుటుంబానికి తీరని లోటన్నారు. కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయనవెంట సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు గంటా లక్ష్మీపతి, మంగళ పుల్లయ్య, గజ్జే నాగేశ్వరరావు, నెల్లూరు నగర నాయకులు మూలం ప్రసాద్, సిపిఎం మండల పార్టీ సభ్యులు అన్వర్ భాషా, డాక్టర్ సుబ్బరాయుడు, వేము పించలయ్య, గాడి సుధాకర్, ఉప్పలపాడు మస్తాన్ ఉన్నారు.

బాలికా దినోత్సవం

ప్రజాశక్తి-కావలి : ప్రస్తుతం సమాజంలో బాలికలు విద్యాపరంగా, ఆరోగ్య పరంగా బాగా అభివృద్ధి చెంది బాలురతో పాటు సమాన స్థాయిలో ముందుకు పోయే దానికి ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకొని అభివృద్ధి పథంలో బాలికలను ముందుకు తీసుకు రావాలని సామాజిక కార్యకర్త, ఎస్‌సి అండ్ ఎస్‌టి జిల్లా విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ సభ్యులు ఐ.సాయి ప్రసాద్ తెలిపారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాలలో, గిరిజన ప్రాంతాల్లో వున్న బడి ఈడు బాలికలకు ప్రభుత్వంతో పాటు ఇతర స్వచ్ఛంద సంస్థలు చొరవ తీసుకుని వారికి విద్యను అందించి, బాల్య వివాహాలు అరికట్టి బాలికలను చైతన్యం చేయాలని కూడా సాయి ప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో లోక్ అదాలత్ మెంబర్ ఎం.మాలకొండారెడ్జి మాట్లాడుతూ హాస్టల్లో చదివే బాలికలు క్రమశిక్షణ కలిగి మంచి వాతావరణంలో విద్యనభ్యసించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని సూచించారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ ఎస్.సంధ్యారణి, టీచర్స్ మల్లికా, అనిత పాల్గొన్నారు.

ఈ క్రాప్ తప్పనిసరి



ప్రజాశక్తి-ఉదయగిరి : మండలంలోని 12 ఆర్‌బికెలు రైతు భరోసా కేంద్రాల ద్వారా ఈ క్రాప్ చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి ఆంజనేయ నాయక్ పేర్కొన్నారు. బుధవారం స్థానిక కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ 4,933 రైతులు ఉండగా రూ.3,69,97,500 కోట్లు రైతు భరోసా ద్వారా రైతులు లబ్ధి పొందారన్నారు. ఈ సర్వే రైతు చేయించుకోవడంతో సున్నా వడ్డీతో పంట రుణాలు, పంట బీమా, సబ్సిడీ బ్యాంక్ రుణాలు పంట నష్టపరిహారం రాష్ట్ర ప్రభుత్వం ఉచితంగా అదిస్తుందని తెలిపారు. రైతులు తమపంటకు ఈ క్రాఫ్ట్‌ను చేర్చుకోవడం బాధ్యత అని, తప్పనిసరిగా చేయించుకోవాలని ఆయన తెలిపారు. కార్యక్రమంలో ఎఇఒ రాజశేఖర్ పాల్గొన్నారు.

మద్దిబోయిన కుటుంబానికి పరామర్శ



ప్రజాశక్తి-బిట్రగుంట : మద్దిబోయిన శేషాద్రి యాదవ్ తండ్రి మద్దిబోయిన వెంకటసుబ్బయ్య యాదవ్ గత కొంతకాలంగా అనారోగ్యంతో మరణించగా బుధవారం వారి పెద్దకర్మకు రాజ్యసభ సభ్యుడు, బిఎంఆర్ హేచరీస్ గ్రూప్ చైర్మన్ బీద మస్తాన్ రావు వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా బిఎంఆర్ మాట్లాడుతూ మద్దిబోయిన శేషాద్రి యాదవ్‌కు తండ్రి లేని లోటు ఎవరు తీర్చలేనిదని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నానని, వైసిపి పార్టీ అండదండలు వారి కుటుంబ సభ్యులకు ఎప్పుడు ఉంటాయని పేర్కొన్నారు ఆయనతో బోగోలు మండల వైఎస్ఆర్సిపి మండల కన్వీనర్ మద్దిబోయిన వీరరఘు, బిఎంఆర్ గ్రూప్ డైరెక్టర్ వేణుగోపాల్ రెడ్డి, బిఎంఆర్ గ్రూప్ సెక్యూరిటీ సిబ్బంది పాల్గొన్నారు.

'గడపగడపకు మన ప్రభుత్వం'

ప్రజాశక్తి-జలదంకి : మండల కేంద్రమైన జలదంకిలోని నెహ్రూ నగర్ గిరిజన కాలనీ అప్పారావు తోట, ఎస్‌సి కాలనీలలో బుధవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ముఖ్యఅతిథిగా మేకపాటి రాజగోపాల్ రెడ్డి హాజరయ్యారు. ఎంపిడిఒ సింగయ్య, మండల కన్వీనర్ పాలవల్లి మాలకొండా రెడ్డి, జెడ్‌పిటిసి శివలీలమ్మ, జెసిఎస్ కన్వీనర్ తిప్పారెడ్డి ఇందిరమ్మ, సర్పంచ్ చలంచర్ల అనురాధ, సొసైటీ అధ్యక్షులు కేతిరెడ్డి రవీంద్రారెడ్డి, జిల్లా ప్రచార కార్యదర్శి ఇస్కుమదన్మోహన్ రెడ్డి, జిల్లా వ్యవసాయ జనరల్ సెక్రెటరీ రావి ప్రసాద్ నాయుడు, తదితరులు పాల్గొన్నారు.

ఎస్ఐగా తిరుపతయ్య బాధ్యతలు

ప్రజాశక్తి-వరికుంటపాడు



వరికుంటపాడు పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా కె.తిరుపతయ్య బుధవారం బాధ్యతలు చేపట్టారు. కందుకూర్ రూరల్ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీపై వరికుంటపాడు పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్‌గా బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఎస్ఐ కె.సుమన్ ఎన్నికల బదిలీలో భాగంగా విఆర్‌కు వెళ్లారు. ఈ సందర్భంగా ఎస్ఐ కె.తిరుపతయ్య మాట్లాడుతూ మండలంలో అసాంఘిక కార్యక్రమాలు చేపట్టే వారిపై ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు. గ్రామాలలో ఘర్షణలకు పాల్పడకుండా ఉండాలని, ఏవైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు.

గ్రామ వ్యవసాయ సహాయకులకు శిక్షణ



మాట్లాడుతున్న అధికారులు

ప్రజాశక్తి-మర్రిపాడు : స్థానిక వ్యవసాయ శాఖ కార్యాలయంలో గ్రామ వ్యవసాయ సహాయకులకు పంట కోత ప్రయోగంపైన శిక్షణ కార్యక్రమంలో ఎఎస్ఒ విజయ్‌కుమార్, డిఎస్ఒ శ్రీనివాసులు పాల్గొని మాట్లాడుతూ ప్రధాన మంత్రి పంటలఫసల్ బీమా యోజన, వైఎస్ఆర్ ప్రీక్రాప్ ఇన్సూరెన్స్ పథకంలో పంటకోత ప్రయోగాలు ఎలా నిర్వహించాలి, వాటి పర్యవసానం ఎలా ఉంటుందో అవి చేయడం వల్ల రైతులకు ఎలాంటి లాభాలు, నష్టాలు ఉంటాయో వివరించారు. అధికారులు ఇచ్చిన సూచనలను ప్రతీరైతు పాటించాలని కోరారు. రబీ సీజన్‌లో పూర్తి చేయాలన్నారు. కార్యక్రమంలో వ్యవసాయ శాఖ ఎఒ రామ్మోహన్, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.